తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 302 | శుక్రవారం | 04 - 04 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 www.telanganamuchatlu.in

# రాబోయే రోజులు బీఆర్ఎస్ వే

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

**- ప్రజలకు కాంగ్రెస్ మోసం అర్థమైంది**

**- రజతోత్సవ సభను జయప్రదం చేయాలి**



రాబోయే రోజులు బిఆర్ఎస్ వేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌కు తిరుగుండదని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని అర్థం చేసుకున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌ?సలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్తగా హరీశ్ రావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయకర్తగా వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకొని సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.పది లక్షల మంది తరలివచ్చే సభకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని,ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం

**- రాజ్యసభలో వక్ఫ్ బిల్లు**
**వక్ఫ్ బోర్డులలో**
**- మహిళలకు ప్రాధాన్యం**
**గిరిజన ఆస్తులకు**
**- రక్షణ కల్పిస్తూ వక్ఫ్**
**బిల్లు సవరణ**

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు. రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేం దుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు.వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు.వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయిమ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు తెలియజేశారు.భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణకు సంబంధించి 1995లో వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అయితే, ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందంటూ మోదీ సర్కారు సవరణ తీసుకొచ్చింది. దీనికి నిన్న లోక్ సభ ఆమోదముద్ర వేసింది. ఇంతకీ ఈ మార్పుల సంగతి ఒక్కసారి చూద్దాం. 1995 లో చట్టం ముస్లిం సమాజంలో దానధర్మాల ఆస్తులను మతపరమైన, సామాజిక ఉద్దేశాల కోసం రక్షించడానికి రూపొందింది. అయితే, దీనిలో కొన్ని లోపాలు అవినీతి, ఆస్తుల దుర్వినియోగం, పారదర్శకత లేమి కారణంగా కేంద్ర ప్రభుత్వం 2025లో వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టింది.1995 చట్టం ప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టం కింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన, దాతృత్వ ఉద్దేశాల కోసం శాశ్వతంగా అంకితం చేయడం. ఇది మూడు రకాలుగా ఏర్పడుతుంది: 1) ప్రకటన ద్వారా, 2) దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్ బై యూజర్), 3) వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్-అలల్-ఔలాద్). ఈ చట్టం కింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించే, వాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వే చేస్తారు. వివాదాలను వక్ఫ్ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి, వీటి నిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాలి, ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. అయితే,

ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం, ఆస్తుల దుర్వినియోగం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఉదాహరణకు కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్ బోర్డులు ప్రభుత్వ ఆస్తులను కూడా వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదమైంది.ఇక, కొత్తగా తెచ్చిన 2025 బిల్లు వక్ఫ్ చట్టాన్ని "యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్"గా పేరు మార్చుతోంది. ఈ బిల్లు పారదర్శకత, సాంకేతికత ఆధారిత నిర్వహణను లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి అతని సొంతం కావాలి. తాజా చట్టంలో "వక్ఫ్ బై యూజర్" నిబంధన తొలగించబడింది. వక్ఫ్-అలల్-ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌కు మారింది. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరు నెలల్లో కేంద్రీయ పోర్టల్‌లో నమోదు చేయాలి. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతో పాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను చేర్చాలి. ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతిమం కావు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేయవచ్చు. సెక్షన్ 40 తొలగించబడి, వక్ఫ్ బోర్డులు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉండదు.1995 చట్టం వక్ఫ్ ఆస్తుల రక్షణపై దృష్టి పెట్టగా, 2025 బిల్లు పారదర్శకత, దుర్వినియోగ నివారణ, స్త్రీల హక్కుల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే, వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తి తగ్గడం, ప్రభుత్వ జోక్యం పెరగడం వివాదాస్పదమైంది. ఈ సవరణలు ముస్లిం సమాజ ఆస్తుల నిర్వహణలో కొత్త దశను తెస్తాయా లేదా అన్నది చూడాలి.



# నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

**- నిర్వాసితుల పునరావాసానికి సమగ్ర ప్రణాళిక ఆచరిస్తున్నారా..?**

**- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**- సమాధానమిచ్చిన కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్. పాటిల్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించిందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. నిర్వాసితుల పునరావసం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి..ఆచరిస్తున్నారా అని అడిగారు. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్.పాటిల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. కేంద్ర జల శక్తి మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన వివరాలు ఇలా..

- భారత ప్రభుత్వం 1980లో జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్‌పీపీ)ని రూపొందించి, నదులను అనుసంధానం చేసే (ఐఎల్ఆర్) పనిని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీ ఏ) కి అప్పగించింది.

- 30 ఐఎల్ఆర్ ప్రాజెక్టులు, పెనిన్సులర్ కాంపోనెంట్ కింద 16 లింక్ ప్రాజెక్ట్‌లు,హిమాలయన్ కాంపోనెంట్ కింద 14 గుర్తించబడ్డాయి. జాతీయ దృక్పథ ప్రణాళిక కింద ఉన్న 30 ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్‌లలో, 11 లింక్ ప్రాజెక్ట్‌ల యొక్క వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, 26 లింక్ ప్రాజెక్ట్‌ల సాధ్యాసాధ్యాల, మొత్తం 30 లింక్ ప్రాజెక్ట్‌ల ప్రీ-ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయి.

- ఐదు ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యత లింక్ ప్రాజెక్ట్‌లుగా గుర్తించబడ్డాయి.

- అవి..కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్, గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్ట్ (3 లింక్‌లను కలిగి ఉంటుంది) మరియు సవరించిన పర్బతి-కలిసింద్-చంబల్ (మార్పు చేయబడిన పీకేసీ) లింక్ ప్రాజెక్ట్. కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్ మొదటి ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్, దీని అమలు ప్రారంభమైంది.

- ఇక.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ■ మిగతా 3లో..

# అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి...

**- మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి.**

**- జిల్లాలో మరో 20 చోట్ల ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



అమ్మాయి పుడితే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలనీ, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు 18 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి గురువారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే



# హైదరాబాద్ లో భారీ వాన

**పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి..**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు )**

రెండు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపించింది. కొన్ని జిల్లాల్లో ఎండలు దంచికొడుతుంటే.. మరికొన్ని జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ లో మండుతున్న ఎండల నుంచి ఉపశమనం లభించింది. అకస్మాత్తుగా మధ్యాహ్నం వేళ వాతావరణం మారి.. చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో పలు చోట్ల 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి.నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. పదర మండలం కోడోని పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. పొలంలో కూలీ పనులకు వెళ్లిన సమయంలో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది. పిడుగుపాటుకు పొలంలో పనిచేస్తున్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను సుంకరి సైదమ్మ (35), ఈదమ్మ (55) గా పోలీసులు గుర్తించారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మకు తీవ్రగాయాలు కాగా.. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, మరి కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. 2 నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.ఛత్తీస్ గఢ్, నైరుతి మధ్యప్రదేశ్ ప్రాంతాలలో సముద్ర మట్టానికి 1.5 కి.మీల ఎత్తులో చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర నుంచి కొమరిన్



### జిల్లా ఎస్పీని కలిసిన పెద్దమందడి

# నూతన ఎస్సై శివకుమార్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి ఎస్సై, శివకుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా..పెద్దమందడి ఎస్సై శివ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిం చరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శివకుమార్ వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పెద్దమందడికి బదిలీపై వచ్చారు. పెద్దమందడి ఎస్సైగా పని చేసిన యుగంధర్ రెడ్డి వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్టేషన్‌కు బదిలీపై వెళ్ళారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**– అధ్యక్షుడిగా పిట్టల కుమారస్వామి.**



**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
హనుమకొండ జిల్లా హసన్‌పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హసన్‌పర్తి జడ్‌ప హెచ్‌ఎస్ హైస్కూల్లో హసన్‌పర్తి పౌర సమాజం జేఏసీ చైర్మన్ అను మాండ్ల విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో హసన్‌పర్తి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా పిట్టల కుమారస్వామి,కన్వీనర్‌గా పెద్దమ్మ శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్ గౌరవ అధ్యక్షులుగా గురుమూర్తి శివకుమార్, గౌరవ సలహాదారు అనుమాండ్ల విద్యాసాగర్ కో కన్వీనర్గా దీకొండ బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ పట్టణ సమస్యలను పరిష్క రించుకోవడానికి, ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వం, అధికారుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకు వెళ్లడానికి రాజకీయా లకు అతీతంగా అభివృద్ధి కమిటీ పనిచేస్తుందన్నారు. గ్రా మాన్ని అభివృద్ధి దిశలో తీసుకవెళ్లేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మాటేటి భాస్కర్, హసన్‌పర్తి గ్రామ పురోహితులు గురుమూర్తి గురుదత్తు, బిఆర్‌ఎస్ యూత్ నాయకులు జిర్ర అనిల్ కుమార్,దాసరి నగేష్ ,విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు చెన్నూరి శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారుడు ఇమ్మడి రాజేందర్, మేకల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన దయానంద్





**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి పట్టణం జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో నెల రోజులు "మిడ్ డే మిల్స్" కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అనంతరం విద్యార్థులకు వడ్డించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవ రావు,మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు,పట్టణం కాంగ్రెస్ నాయుకులు కమల్ పాషా,సారధి రెడ్డి, పట్టణం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## సాయం చేస్తే ప్రజలకు సేవ చేసే డాక్టర్‌ను అవుతాను

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



నిరుపేద కుటుంబం జన్మించిన మహబూబాద్ జిల్లా, బయ్యారం మండలం, ఉప్పలపాడు గ్రామానికి చెందిన నిరుపేద మారుమూల గిరిజన తండాకి చెందిన బానోతు బాలాజీ భార్య బుజ్జి దంపతులకు ఇద్దరు కుమారులు జన్మించిన అందులో మొదటి సంతానం బానోతు మహేందర్ చదువులో చాలా చురుకైనవాడు, ఎంబిబిఎస్ రెండో సంవత్స రం చదువుతున్నాడు. ఆర్థిక పరిస్థితులు వలన తన చదువు కొనసాగించలేకపోతున్నానని తెలంగాణ ముచ్చట్లు పేపర్‌కి తెలియజేశారు. ఎవరైనా దాతలు ఉంటే ఆదుకొని తనకు సహాయం చేసి తన డాక్టర్ చదువుకు సహకరించాలని బాబు వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. దాతలు ఎవరైనా ఉంటే 6305684141పై ఫోన్ నెంబర్‌కి సంప్రదించగలరు అని తల్లిదండ్రులు తెలియజేశారు.

# వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈనెల 6న జరగబోయే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి ఈరోజు ఆలయ పరిసరాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, భక్త సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షించే పవిత్ర ఉత్సవం. ఈ వేడుకలు భక్తులంతా భద్రంగా, ఆధ్యాత్మికంగా అనుభవించేం దుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపడు తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసరాల్లో శుభ్రత, తాగునీరు, శాశ్వత టెంట్‌ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలి. పోలీస్ శాఖ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. పెను తాకిడిని దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలి అని తెలిపారు. అలాగే, అన్నదానం, ప్రసాద విభాగాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో క్యూలైన్లను మెరుగు పరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాలి అని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో, తహసీల్దార్, పోలీస్ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం విశేషంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు.

అన్యాయానికి వ్యతిరేకంగా, రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు. ఆయన చూపిన మార్గంలో నడిచి, రైతుల సంక్షేమం కో సం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అం దిస్తోంది. ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు రైతుల భద్రతకు కల్పించిన అద్భుత సంక్షేమ కార్యక్రమా లు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారి జీవనోపాధిని మరింత మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అని పేర్కొన్నారు. అదనంగా, రైతులు అన్నదాతలు వారికి గౌరవం కల్పించడం మన బాధ్యత. దొడ్డి కొమురయ్య వంటి పోరాట యోధుల త్యాగాల వల్లే ఈ రోజు రైతులు హక్కులు పొందగలుగుతున్నారు. ఈ త్యాగాలను గుర్తుంచుకుని, ప్రతి రైతు సంక్షేమానికి పాటుపడాలి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రాంతీయ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ, రైతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# సత్తుపల్లి లో నర్సింగ్ కళాశాలకు ఎమ్మెల్యే రాగమయి శంకుస్థాపన



**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనంకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు బట్టి విక్రమార్కకి,తుమ్మల నాగేశ్వరరావుకి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నర్సింగ్ కళాశాల నిర్మాణం చేపట్టటం ఎంతో సంతోషంగా వుంది అని, అందరు మంచిగా విద్యారంగంలో రాణించి జీవితంలో స్థిరపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ఉద్యమ కెరటం దొడ్డి కొమరయ్య

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్లను భూస్వాములను ఎదిరించి ఆనాటి తుపాకీ తూటాలకు నేల కొరిగి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమ కెరటంగా, తొలి తెలంగాణ సూర్యుడిగా నిలిచిపోయిన వ్యక్తి కొమరయ్య అని మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లు అర్పించారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3వ తారీకు న నేటి జనగామ జిల్లా కడవెండి గ్రామంలో గట్టమ్మ కొండయ్య దంపతులకు జన్మించి ఆనాడు జరిగిన భూస్వామ్య జమీందారుల అరాచకాలకు కమ్యూనిస్టు పార్టీ అండన తిరుగుబాటు చేసి జాగిర్ధర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి



గూడాల చేతిలో జరిగిన పోరాటంలో ఉద్యమాలకు ముందు ఉండి తన గుండెను ఎదురొడ్డీ కేవలం 19 సంవత్సరాల వయసులో తుపాకి తూటాలకు బలి అయిన తెలంగాణ ప్రత్యేక సాధన తొలి సాయుధ పోరా ట అమరవీరుడు అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశ యాలను పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఉందని, అలాంటి వీరుడు సాధించిన ఆశయంతో మనమంతా తెలంగాణ సాధించుకున్నామని, అలాంటి మహా వ్యక్తిని ఈనాడు గుర్తించి ప్రభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొడ్డి కొమరయ్య ఆశ యాల సాధనకు పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు పాడిపండ్ల ప్రసాద్ చింతల పెద్ద వెంకయ్య పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

**- జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

**- డబ్ల్యుజెఐ జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి కేంద్రంలోని యాదవ భవన్ లో గురువారం జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో జర్నలిస్టు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు మంత్రుల పర్యటనలు ,సభలు సమావేశాలు జరిగిన నప్పుడు అక్రిడిటేషన్ ఉన్న వారికె పాసులు ప్రజావాణి కార్యక్రమానికి రానివకపోవడం అక్రిడిటేషన్ వ్యాలువ్ స్టిక్కర్లు అక్రిడిటేషన్ లేని జర్నలిస్టుల పై బెదిరింపులు (దాడుల)వంటి తదితర అవమానకర మైనటువంటి అంశాలను ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రింట్ , ఎలక్ట్రాని (యూటుబ్) మీడియా చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండ చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందన్నారు జర్నలిస్టులకు జీతభత్యాలు ఉండవు అయినసరే సమాజంలో ప్రజలకు ఏదో ఒక సేవా చేయలనే మానవత్వంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిలాగా పనిచేస్తూ జర్నలిజాన్నే నమ్ముకుని నిజమైన వర్కింగ్ జర్నలిస్టు రాత్రి పగలు వార్తలకొరకు పరుగు తీసేక్రమంలో అటువంటి జర్నలిస్టుకు ఏదైన జరిగితే వారికుంటుంబం అంతా రోడ్డున పడుతుంది అలాంటి వారి కుటుంబానికి 10' లక్షలరూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు జర్నలిస్టుల పిల్లలకు కేజి నుండి పిజీ వరకు ఉచ్చిత విద్యనందిచాలన్నారు. అర్హు లైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలలు కేటాయి ంచి పట్టాలిస్తు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పతకంలో బాగంగ ఇండ్లు నిర్మించి ఇవ్వాల ని కోరారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రాణ ప్రతాప్ మాట్లాడుతు వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా వనపర్తి జిల్లా కమిటీ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు వారు పడుతున్న బాదలు ఎదుర్కొంటున్న అవమానాలను మాదృష్టికి తీసుకువచ్చిన ప్రతి జర్నలిస్టుకు ధన్యవాలు తెలుపుతు మావంతు కృషిచేస్తూ ఈ సమస్యలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామన్నారు అనంతరం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, జి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓలను కలిసి జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డబ్ల్యుజెఐ యూనియన్ కు సంబంధించిన విశ్వాసం నామసంవత్సర దైనందిని 2025చ26 పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్,రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు, జిల్లా కార్యదర్శులు మురళి మోహన్, గోవింద్ గుప్తా గోపాల్, వీణ గోపాల్, ఈశ్వరయ్య, మంగరాయి వెంకటేష్, యాదయ్య సాగర్, తిరుపతి, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.







## వనపర్తి జిల్లాలో గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ విడుదల

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరపున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ మాటాడుతూ.. యువత మరియు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తు మందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, బుచ్చయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జగన్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బంది, జిల్లా మహిళ సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి పాల్గొన్నారు.



## నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోపు పూర్తి చేయాలి**

**-ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి విద్యుత్ సబ్ స్టేషన్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. మద్దులపల్లిలో మద్దులపల్లి నుండి తల్లంపాడు - తెల్దారుపల్లి జెడ్పీ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 80 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వరంగల్ క్రాస్ రోడ్డులో తరుణి హాట్ నందు 2 కోట్లతో ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా అన్ని రంగాలకు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్ లను అభివృద్ధి చేస్తుందని, ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ ప్రాంతంలో పవర్ ఇబ్బందులు తొలగించేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని అన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయినా ఎక్కడా వెనకడుగు వేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. గడిచిన 15 నెలలో అన్ని శాఖలలో ప్రక్షాళన చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అందిస్తున్నామని అన్నారు. చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో గూడూరు పాడు నుండి గోళ్లపాడు - ఊటవాగు తండ రోడ్డు వరకు 2 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ.- ఈ. శ్రీనివాస చారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరినాథ్ బాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, డి.ఈ. సి.హెచ్. నాగేశ్వర్ రావు, డి.ఈ. హీరాలాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

మొదటి పేజీ తరువాయి

గోదావరి (ఇచ్చంపల్లి) - కృష్ణా (నాగార్జున సాగర్) లింక్, ప్రత్యామ్నాయ గోదావరి (ఇచ్చంపల్లి)-బీ. కృష్ణా (నాగార్జున సాగర్) లింక్.. ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయినట్లు తెలిపారు.

- ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజల స్థానభ్రంశం మరియు వారి పునరావాస సమస్యలను వివరణాత్మక అధ్యయనంతో వేగవంతంగ పరిష్కరిస్తున్నాం.

- భూ సేకరణ, మరియు భూ పరిహారం చట్టం అమలు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షిస్తూ.. నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## పాత రైతు బజార్ నుపున: ప్రారంభం చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**





ఖమ్మం కార్పొరేషన్: 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ ఆర్డిఓ ఆఫీస్ పక్కన గల పాత కూరగాయల మార్కెట్ (రైతు బజార్)ను పున ప్రారంభం చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రఘునాధపాలెం మండలం రైతులు స్వయంగా వారి పోలాలలో పండించిన కూరగాయలు మాత్రమే ఈ రైతు బజార్లో అమ్ముకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. గురువారం మంత్రి తుమ్మల,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. దళారులు ఎవరు కూడా మార్కెట్లోకి ప్రవేశిస్తే తక్షణమే అధికారులు స్పందించి అక్కడినుండి పంపేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రైతు అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మరియు వివిధ డివిజన్ల కార్పొరేటర్ లు తుమ్మల గెలుపు కోసం ఎన్నికలలో కష్టపడి పనిచేసిన 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ వారి ముఖ్య అనుచరులు,కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**అల్వాల మాజీ ఉపసర్పంచ్ జి.సుదర్శన్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చెప్పట్టిన తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చౌకధర దుకాణం (రేషన్ షాపు) దగ్గర సన్నబియ్యాని తూకం చేసి గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్రమం లో ఆయన మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నారనీ ఈ పథకం పేదలకు వరం లాంటిదని, పేదలందరూ తినే విధంగా సన్నబియ్యం కార్యక్రమం పకడ్బందీగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసిందని, ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని గ్రామంలో ప్రతి ఒక్కరూ సన్న బియన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సునీత , చంద్ర రెడ్డి, బాల్ రెడ్డి, గోవర్ధన్. ఏర్పుల.శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, బొందల కురుమూర్తి,అజ్జిగెర్, మహేష్, వెంకటన్న తదిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**

సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఈకార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన 32 మంది లబ్ధిదారులకు 13 లక్షలు 2 వేలు రూపాయలు విలువ గల చెక్కులు అందజేశారు సత్తుపల్లి మండలం కు చెందిన 39 మంది లబ్ధిదారులకు 12 లక్షలు 26 వేలు 500 రూపాయలు విలువ గల చెక్కులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కి 10 లక్షలు ఆర్థిక వైద్య సహాయం మాత్రమే కాకుండా,వైద్య ఆరోగ్య ఖర్చులు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మరియు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి చైర్మన్ ఏఎంసి దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి, సీనియర్ నాయకులు చల్ల గుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా, మరియు సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయ కులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి...





**- కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఏ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ
- యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తాం
-ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో పర్యటించి బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి అన్నారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ – తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మద్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపా యలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపా యలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగిలో కూడా రైతుల పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కస్నాతండ – తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికు 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నేడు అనేక కార్యక్రమా ల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిం దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. అనతరం కొత్త లింగాల అంగన్ వాడి కేంద్రంలో దాతలు డా. జానకిరామయ్య సరోజిని మనమడు అభి ఏర్పాటు చేసిన పవర్ ఇన్వెటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. భవిత కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరులోని చంద్రుపట్ల, మందలపాడు, తల్లాడ, కామేపల్లి మండలం గుంప్రేల గూడెం, కొత్త లింగాల, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలంలో బారుగూడెం, కొణిజెర్ల, గాంధీ నగర్ కాలనీ, కొత్తూరు, కామమార్చన్ మండలం ఇండస్ట్రీయల్ ఏరియా, చిమ్మపూడి, మధిర మండలంలో దెందుకూరు, మోటమర్రి, కేజీ సిరిపురం, మామునూరు, సత్తుపల్లి మండలం జవహర్ నగర్, లింగాపాలెం–1, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం జిల్లాచెరువు సింగారెడ్డిపాలెం–2 గ్రామాల్లో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. సునీత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు జి. శివప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి. మధుసూదన రావు, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి యన్.మాధవి, సిపిఓ ఏ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బి.కళావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఉషారాణి, మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు, సీడీపీఓలు, ఏసీడీపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఎప్పుడైనా పేదల పక్ష్యాన నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రయే అని, రేషన్ షాపులు ద్వారా పేదలకు సన్నబియ్యం అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చింతకాని మండలములోని నేరడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ప్రజలు సంతోషముగా ఉన్నారని చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు అఫ్జల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ నాణ్యతలోపం కారణంగా రేషన్ బియ్యాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోలేకపోతున్నారన్న విషయాన్ని గ్రహించి సన్నబియ్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రతి నిరుపేదకు ఆనందదాయకం అని అన్నారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు పేదవాడి కడుపు నింపే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, ఎస్ కే సుభాని, గ్రామ కాంగ్రెస్ నాయకులు మంకెన నాగేశ్వరరావు, పులిపాటి బాబు, ఎస్ కే యాకూబ్ పాషా, నున్న నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు, ఆలస్యం నరసింహారావు, నన్నక కోటయ్య, ఎస్కే మైబు సాహెబ్, ఆలస్యం వెంకయ్య కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ నాయకులు, లబ్దిదారులు తదితరలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరపాలి

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణం నంబర్– 3815010 నందు సన్నబియం పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. చౌక ధరల దుకాణం లో 621 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని ప్రతి నెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాల్ వచ్చాయని రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపు లో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నాము. పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని తప్పనిసరిగా ఈ–పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది
-25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ
-కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా మంత్రివర్యులు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కోనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదంతులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి ప్రపంచబ్యాంక్ నిధులు విడుదల 3500కోట్లు

**విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజా రాజధాని అమరావతి మరో ముందడుగు వేస్తోంది. అమరావతి సుస్థిర అభివృద్ధి ప్రాజెక్ట్‌కు భారీ సాయం అందింది. అమరావతి ప్రాజెక్టు ఆర్థిక సాయానికి ఇచ్చిన హామీ మేరకు.. ప్రపంచ బ్యాంక్ నిధులు విడు దల చేసింది. మొదటి విడతగా రు. 3535కోట్ల రుణాన్ని ప్రపంచ బ్యాంక్ విడుదల చేసింది. ఈ మొత్తం ఇవాళ ఏపీ ఖాతాలకు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి, వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం, ఊజఆఅూ సహా పలు సంస్థలు ఈ ప్రాజెక్ట్‌కు నిధులు సమకూర్చుతున్నాయి. ఈ నిధుల తో అమరావతిని ఆధునిక, వాతావరణ-స్థిరమైన నగ రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమవుతు న్నాయి. వరల్డ్ బ్యాంక్ అమరావతి అభివృద్ధి కోసం ?3,535 కోట్లను మొదటి విడతగా విడుదల చేసింది. ఈ నిధులు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలకు జమ కానున్నాయి. అమరావతి ప్రాజెక్టు 6800కోట్ల ( వి800 మిలియన్లు, ). అందించేందుకు అక్టోబర్‌లో జరిగిన వరల్డ్ బ్యాంక్ గవర్నింగ్ బాడీ సమావేశంలోనే ఆమోదించారు. అమరా వతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, నగరం మొదటి దశ అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ సహాయం అందిస్తుంది. ఈ కార్యక్రమం సంస్థలను బలోపేతం చేయడానికి, రాష్ట్రాన్ని గ్రోత్ సెంటర్‌గా , సిటీగా నిర్మించడానికి, నివాసితులకు అవకాశాలను సృష్టించ డానికి సహాయపడుతుంది.2050 నాటికి 35 లక్షల మంది జనాభాను సమకూర్చేందుకు 217 చదరపు కిలోమీటర్ల నగరం కోసం ఏపీప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందని...ప్రస్తుతం అమరావతి ప్రాంతంలో సు మారు 1 లక్ష మంది నివసిస్తున్నారని ప్రపంచబ్యాంక్ తన నివేదికలో పొందుపరిచింది. నగర రవాణా అవసరాలను ప్లాన్ చేయడానికి, నిర్వహించడానికి కొత్త ఏకీకృత మెట్రోపాలిటన్ రవాణా అథారిటీని స్థాపించడంలోనూ... నీటి సరఫరా, మురుగునీటి వంటి ప్రాథమిక సేవల కోసం ఈ నిధులు ఉపయోగపడతాయని చెప్పింది. అమ రావతి నగరం కోసం ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ వాతావరణ-స్థిరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. ఇందులో 320 కిలోమీటర్ల ఆర్టీరియల్ రోడ్ గ్రిడ్, కార్బన్ పుట్ ప్రింట్ తక్కువ ఉండే1,280 కిలోమీటర్ల నైబర్‌హుడ్ రోడ్లు, విద్యుత్ , టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ కోసం డక్ట్‌లు, నీటి సరఫరా, మురుగునీరు, వర్షపు నీటి డ్రైనేజీ కోసం నగరవ్యాప్త వ్యవస్థలు ఉంటాయి. భవిష్యత్ వరదల ప్రమాదాలను తట్టుకునేందుకు వరద నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తారు. ఇందులో ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, 30 శాతం భూమిని ఖాళీ స్థలాలుగా రిజర్వ్ చేయడం, నీటి నిల్వ రిజర్వాయర్లు సృష్టించడం, బలమైన వరద రక్షణ మౌలిక సదుపాయాల నిర్మాణం, ముందస్తు హెచ్చ రిక వ్యవస్థలు ఉంటాయి.కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా.. వతి మాస్టర్ ప్లాన్‌లో నివాస ప్రాంతంలో 22 శాతం భూమి పేదల గృహ నిర్మాణం కోసం కేటాయించారని, మహిళలు, యువత నైపుణ్యానికి కూడా నిధులు వినియోగిస్తారని ప్రపంచబ్యాంక్ తెలిపిం ది.ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ కూడా అమరావతి కోసం ?6,700 కోట్ల రుణాన్ని ఆమోదించింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ -ంఆః నుండి వి788.8 మిలియన్ల రుణానికి అక్టోబర్‌లోనే ఆమోదం లభించింది. మొదటి విడత త్వరలో అందుబాటులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రత్యేక సహాయంగా ?1,400 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులు ప్రాజెక్ట్‌కు అదనపు ఊతం ఇవ్వనున్నాయి.హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అమరావతి కోసం ?11,000 కోట్ల రుణాన్ని అందించేందుకు అనుమతి లేఖను ఇప్పటికే సమర్పించింది. ఈ రుణం నిర్మాణ కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయ పడుతుంది.జర్మన్ ఆర్థిక సంస్థ నుంచి ?5,000 కోట్ల నిధులు కూడా అందే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మరింత స్పష్టత కోసం అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.

# రాజుల సొమ్ము రాళ్ళపాలు అన్నట్లుగా తెలంగాణ సొమ్ము కేసిఆర్ కుటుంబం పాలు...

**- ఆ కుటుంబ ఆస్తులపై హైడ్రా చర్యలు చేపట్టాలి**

**- బత్తుల సోమయ్య**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

గురువారం ఉదయం 9:30 గం౹౹ల లకు రాష్ట్ర సీనియర్ జర్నలిస్టు మోహన్ బైరాగి డిజిటల్ మీడియా రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఆర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పించి, రాష్ట్ర వ్యాప్తంగ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వివరించుతూ వాటి పరిష్కారం కోసం ఏప్రిల్ 13వ తేదిన హైద్రాబాద్ సోమాజిగూడలో జరిగే సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల జేఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడు తూ అనేక దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష వివిధ రకాల పోరాటాలు, ఉద్యమా లు, త్యాగాలు ఎన్నో బలిదానాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ద్రోహుల పాలిట వరంగా, కేసిఆర్ కుటుంబా నికి ఉ పాధిగా ఉద్యమకారులకు ఊరి కో య్యాలగా దాపరించిందని, గత పది సంవ త్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏమి జరిగిందో సామాన్య ప్రజలకు సైతం అర్ధం కావటంతో తగిన గుణపాఠం చెప్పారు. కేసిఆ ర్ ప్రజా వ్యతిరేక ఆ ప్రజాస్వామిక పొకడలు సహించలేని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మ్యానిపె స్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను చూసి అమరవీరుల తల్లిదండ్రులు ఉద్యమకా రులు సంబ్బండ వర్గాల ప్రజలు గంపగుత్తగా ఓట్లు వేసి రెవంత్రెడ్డి నేతృత్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చారు. సియం రెవంత్రెడ్డి తన ఏడాదిన్నర పాలనతో తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల తల్లింద్రడులకు చేసిన వంచెనను కేసిఆర్ పాలన తీరును తలపిస్తుంది. హామీల అమలు లేదు, ఉద్యమకారుల ఊసే లేదు, మంత్రులు సైతం మాట్లాడటం లేదు. ఎంత సేపు ఉన్న కేసిఆర్ ప్రభుత్వం. కేసిఆర్ కుటుంబం అనేక కబ్జాలు చేసారని, రాష్ట్ర కజానను దోచుకునాన్నరని పదే పదే చేబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై హైడ్రా తరహా చర్యలు చేపట్టి ఆ భూములను స్వాధినం చేసుకొని తెలంగాణ ఉద్యమకారులకు జర్నలిస్టు మిత్రులకు ఆర్హత ఉన్న ప్రజలకు భూ పంపినికి స్వీకారం చుట్టాలని లేదా ఈ రెండు సంత్సరాల నుండి ఏ విధంగానైతే నిర్లక్ష్యంగా ఉంటున్నారో, అదే విధంగా ఇక ముందు కూడ కొనసాగితే పార్టీలు వెరైనా పాలకుల బుద్దులు ఒకే విధంగా ఉంటాయని రేవంత్రెడ్డి భావించకుండా జూన్ 2 తారీకు వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు. ఎక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అట్లాగే ఉద్యమ కారులకి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్ట్ పెట్టిన విధంగా 250 గజాల ఇంటి స్థలం దాని నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు అమ రవీరుల తల్లిదండ్రులకు 25000 రూపాయల పెంక్షన్ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షం లో కేసిఆర్ కుటుంబానికి ఎ శిక్ష ఐతే పడిందో కాంగ్రెస్ పార్టీకి కూడ అదే శిక్ష పడుతుందని హెచ్చరి స్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేఏసి రాష్ట్ర నాయకులు వేముల యాదగిరి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు అంబాల రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి భిక్షం, తీగల రాములు, తునికిపాటి చారి, కుద్దిన్, ఉలంగి పద్మ, తెళ్ళూరి వెంకటేశ్వర్లు, కుర్రి ముత్తయ్య, మందడి వెంకటేశ్వర్లు, పాలకుర్తి కృష్ణ, బొల్లికొండ పాపయ్య, అశోక్ సింగ్, కుక్క సత్యం, పెద్దపాక విజయ్, రాంమాంజ నేయు





లు, వడియా రాజేష్ నాయక్, ఉళ్ళోజు వెంక న్న, లంజపల్లి రామస్వామి, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, కాలింగ్ గురవయ్య, జంపాని ఆంజయ్య పాల్గొని విజయవంతం చేశారు.

# మంగంపల్లి లో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన

**ప్రధాన పాత్ర దారులుగా రైతు ఉత్పత్తి బోర్డు అఫ్ డైరెక్టర్ కుప్పిరెడ్డి వెంకట్రామి రెడ్డి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం, మంగంపల్లి గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి నాటక ప్రదర్శన బుధవారం చివరి దినంగా వీర బ్రహ్మేంద్ర స్వామి, మంగంపల్లి గ్రామానికి చెందిన పాత్ర కుప్పిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంతగానో చూపరులను తన దైన శైలిలో ప్రత్యేక చోటు సంపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు రోజుల నుండి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన, బుధవారం చివరి రోజున బ్రహ్మంగారి సమాధి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. బ్రహ్మంగారి తన శిష్యుడు సిద్దయ్యకు యోగ విద్య కుండలిని శక్తి శరీరంలోని యోగ చక్రాలు గురించి వివరిస్తూ, శరీరం ఒక దేవాలయం అని అందులో దేవతలు ఉంటారని కుండలి ని శక్తిని జాగృతం చేయడం ద్వారా వారిని దర్శించవచ్చని వివరిస్తుండగా, కక్కయ్య అనే వ్యక్తి ఇదంతా విన్నాడు. కక్కయ్య శరీరంలోని అద్భుతాలు చూడాలన్న అతురతతో ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో అతన్ని భార్య నిద్రించడం చూడగానే ఆమె శరీరంలోని దేవతలను చూడాలని ఆమెను ముక్కలుగా నరికి వేస్తాడు. అయినా ఆమె శరీరంలో రక్తం మాంసంలు తప్ప ఏమి కనిపించ పోవడంతో తనను బ్రహ్మంగారి మాటలు మోసం చేశాయని విలపిస్తాడు. అతని మాటలు నమ్మి భార్యను నరికి వేశానని బ్రహ్మంగారు దీనికి అంతటి కారణమని అతని దొంగ అని అందరూ చెప్తాడు. బ్రహ్మంగారు కక్కయ్య అజ్ఞానానికి ఆశ్చర్యపడి వెంటనే కక్కా నేను చెప్పింది.అసత్యం కాదు, నేను అసత్యం పలకను నిదర్శనంగానీ భార్యను బ్రతికిస్తాను అని చెప్పి అతని వెంట అతనిని ఇంటికి వెళ్లి అతని భార్య శరీరంపై మంత్రజలం చల్లగానే అమీ నిద్ర నుండి మేల్కొన్నట్లు లేచి కూర్చుంది. అక్కయ్య బ్రహ్మంగారి మహిమను తెలుసుకొని దగ్గర అయ్యాడు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి (1608-1693) సాంద్ర సింధు వేదమన పేర ప్రఖ్యాతిగాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహా యోగి. ఆత్మజ్ఞాన ప్రబోధకులు.

కాళికాంబ సప్తశతి, వీరకాలి కాంబా శతకాల ద్వారా ప్రపంచానికి తత్వ బోధ చేసిన జగద్గురువు. వైఎస్ఆర్ జిల్లాలోని కందిమల్లయ్య పల్లె లో చాలా కాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ.1693లో సజీవ సమాధి పొందారు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వలన



ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్య పల్లె తర్వాతి కాలంలో, బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి పొందింది. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు, అని ప్రజలు గుర్తు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి జరుగుతున్నాయి అని అన్నారు.సమాధి బ్రహ్మంగారు ఒకరోజు కుటుంబ సభ్యులను శిష్యులను సమావేశపరిచి కొద్దిరోజుల్లో సమాధిలో ప్రవేశించబోతున్నట్లు, తన తర్వాత తన కుమారు డు, గోవిందయ్యకు మఠాధిపత్యం ఇస్తున్నట్లు ప్రకటిం చాడు. సిద్దయ్యకు విశ్వఖ్యాతి కల్పించాలని సిద్దయ్యను పూలు తీసు కురమ్మని అరణ్యానికి పంపి బ్రహ్మంగారు సమాదిలోకి వెళ్లా డు. సిద్దయ్య తిరిగి వచ్చి గురువు కోసం విపరీతంగా విలపి ంచాడు. బ్రహ్మంగారు శిష్యునిపై కరుణించి సమాధిపై రాతిని తొలగించమని ఆదేశించి రాతిని తొలగించిన తర్వాత బయ టికి వచ్చి సిద్దయ్యను ఓదార్చాడు. ఆపై సిద్దయ్య కోరికపై పరి పూర్ణమును బోధించాడు. ఆ తర్వాత సిద్దయ్యకు దండం, కమండలం, పాదుకలు, శిఖా ముద్రికను ఇచ్చి తిరిగి సమాధులకి ప్రవేశించాడు.

# ఘనంగా సింగపురం దయాకర్ జన్మదిన వేడుకలు






**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపి టిసి, ఎంపిటిసిల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సింగ పురం దయాకర్ జన్మదిన వేడుకలు గురు వారం ఆనందోత్సాహంగా జరిగా యి. ఈ సందర్భంగా ఆ యన మిత్రులు, శ్రేయోభి లాషులు ప్రత్యేకంగా కేక్ తెచ్చి కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలో పాల్గొ న్న వారు దయాకర్ సమా జసేవలో చూపిస్తున్న పట్టు దల, ప్రజా సమస్యలపై ఆయన నిరంతర కృషిని ప్రశం సించారు. ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి, వారి సంక్షేమం కోసం పనిచేస్తున్న ఆయన ఆరోగ్యం మంచి ఉండాలని, మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ, తనను మదిన చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే తన ధ్యేయమని, సమాజానికి ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. అవసరమైన వారికి సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుండే దయాకర్ సేవా భావాన్ని మిత్రులు అభినందిం చారు. వేడుకలు ఉత్సాహంగా సాగి, ఆనందభరి తంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, గుండె మల్లేష్, సింగపురం ప్రతిష్, చింత తిరుపతి, సింగపురం రమేష్, నీరటి రత్నాకర్, మాతంగి కుమార్, మారపాక శేఖర్, రడపాక ఆరోగ్యం, చింత రవి, ఐలపాక సుమన్, చింత ప్రవీణ్ పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి**

**వరంగల్, తెలంగాణముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్‌లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జీఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.







## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.**

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ ప్రజా సేవా కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు సేవలు అందించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరకాస్తూ చేసు కొనుటకు యువకులకు అవసరమైన పలు రకాల ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఏమైనా ఆన్లైన్ సైట్ సమస్య ఉంటేపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యాలయ సమీపంలో జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు అధిక రుసుము వసూలు చేస్తున్నాడని కలెక్టర్ దృష్టికి ప్రజలు తీసుకురాగా నేరుగా నిర్వహకునితో మాట్లాడి సరసమైన రు సుము వసూలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం**

## ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :**
రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత కుల సంఘాల నాయకులు బ్యాంకర్స్ సంబంధిత అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, రాజీవ్ యువ వికాస్ నోడల్ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్ పాల్గొని పథకంపై ప్రభుత్వ మార్గ దర్శకాలపై చర్చించడమైనది.ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనార్టీ , క్రిస్టియన్ మైనారిటీ, లబ్ధిదా రుల దరఖాస్తులు 17,673 దరఖాస్తులు గురు వారం వరకు స్వీకరించడమైందని, ఈ దరఖాస్తుల గడువు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం పొడిగించిందని ఇట్టి విష యాన్ని గమనించి నిరుద్యోగులైన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా బ్యాంకర్స్ కు రాజీవ్ యువ వికాసం పై వచ్చే దరఖాస్తులను ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఉన్న పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా బ్యాంకర్స్ కు సూచించడమైనది.ఈ సందర్భంగా రాజీ యువ వికాస్ పథకం మార్గదర్శకాలను సూచి స్తున్న పాంప్లెంట్ నో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరిం చడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధి కారులు ఎంపీడీవోలు, వివిధ బ్యాంకుల పాల్గొన్నారు.

**నేడు( శుక్రవారం) పరకాలలో**

## మెగా జాబ్ మేళా

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శుక్రవారం పరకాలలోని లలిత కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 50 కి పైగా కంపెనీలు నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాకా శాలను కల్పించేందుకు వస్తున్నాయి. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి.జీరో టూ పీజీ వరకూ నిరుద్యోగ యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్విని యోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. పరకాల లలిత కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ మెగా జాబ్ మేళా ప్రారంభమవు తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను కల్పించేందుకే ఈ మెగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చార్మినార్ వద్ద పెను ప్రమాదం తప్పింది

**వరంగల్, తెలంగాణముచ్చట్లు**
మినార్ నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. భాగలక్ష్మి ఆలయం వైపు ఉన్న మినార్ నుంచి పెచ్చులు పడటంతో పర్యాటకులు పరుగులు తీశారు. హైదరాబాద్ నగరంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో ఏకధాటిగా వర్షం కురిసింది. వర్షం దెబ్బతో చార్మినార్ నుంచి పెచ్చులు ఊడిపడినట్లు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు చార్మినార్ వద్దకు చేరుకున్నారు. పరిస్థితి సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని



తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు.

## రూ.లక్షకు చేరనున్న బంగారం




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
భారత్ సహా ప్రపంచంలోని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశానంటుతోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంటే 10 గ్రాముల బంగారం ధర త్వరలో రూ.లక్షకు చేరుకోనుందని వారు చెబుతున్నారు. అయితే జస్ట్ ఒక మాసం క్రితం అంటే.. మార్చి 2వ తేదీన 10 గ్రాముల బంగారం ధర రూ.85,320గా ఉంది. కానీ ఒక నెల రోజులకు అంటే.. ఏప్రిల్ 2వ తేదీకి రూ.11,983 పెరిగి.. ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రూ. 91, 115గా స్థిరంగా ఉంది. ఇక ప్రపంచ మార్కెట్‌లో బంగారం మాత్రం కొత్త రికార్డులు సృష్టించేందుకు పరుగులు పెడుతోంది. అదీకాక.. బంగారం ధరలు అల్ టైమ్ హైలో కొనసాగుతోన్నాయి. పర్ ఔన్స్ బంగారం రూ.3,148.88 డాలర్లుగా ఉంది. అంతుకు ముందు రూ.3,132.53 డాలర్ల వద్ద ఈ ధర స్థిరంగా ఉంది.ఇక ప్రపంచ మార్కెట్ లో బంగారం రికార్డులను సృష్టిస్తోంది. స్పాట్ బంగారం ధర ఔన్సుకు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 3,148.88 డాలర్లకు చేరుకుంది. అనంతరం రూ.3,132.53 డాలర్ల వద్ద స్థిరపడింది.ఇక యూఎస్ గోల్డ్ ఫ్యూచర్ సైతం 0.4% పెరిగి రూ. 3,164.20 డాలర్లకు చేరుకుంది.ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు చుక్కలను తాకుతొందనే అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ఉందని పలువురు పేర్కొంటున్నారు. కానీ 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష చేరడం అసాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. అయితే 10 గ్రాముల బంగారం ధర రూ. లక్ష చేరడానికి.. ఇంకా రూ. 9 వేలు పెరగాల్సి ఉందన్నారు. కానీ అంత ధర ఈ మధ్య పెరగే అవకాశం లేదనే అభిప్రాయాన్ని సైతం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనా 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షకు చేరుకొంటే మాత్రం .. ఆ యా దుకాణాల వైపు కన్నెత్తి కూడా చూడక పోవచ్చుననే అభిప్రాయం సామాన్య మానవుడిలో మొదలైంది..

## 70 ఏళ్ల వారికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా

**- పీఎంజేఏవై వయో వందన కింద అమలు**

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పీఎంజేఏవై వయో వందన' (ఆరోగ్య బీమా) సామాజిక, ఆర్థిక పరిస్థితులతో నిమిత్తం లేకుండా 70 ఏళ్లు, ఆపైన ఉన్న వారందరికీ వర్తింపజేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులిచ్చింది. దీని కింద 70 ఏళ్లు దాటిన వారికీ రూ.5 లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. రాష్ట్రంలో ఇప్పటికే దారిద్ర్య రేఖకు దిగువనున్న వారందరికీ వయసుతో సంబంధం లేకుండా రూ.25 లక్షల వార్షిక పరిమితితో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా ఆరోగ్య బీమా అందుతోంది. 'పీఎంజేఏవై వయో వందన' అమలైతే దారిద్ర్యరేఖకు ఎగువనున్న వారూ రూ.5 లక్షల మేర ఉచిత బీమా పొందే అవకాశం వచ్చింది. మరో వైపు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 70 ఏళ్ల వయస్సున్న వారికి రాష్ట్రం అందించే ఉచిత చికిత్సకు కేంద్రం నుంచి అదనంగా నిధులు వస్తాయి.

**వన్ టైం ఆప్షన్ ఎంచుకోవాలి**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీమా పథకంలో సభ్యులుగా ఉన్నవారు అందులోనే కొనసాగుతారా? పీఎంజేఏవై పరిధిలోనికి వస్తారా? అన్న దానిపై నిర్ణయాన్ని తీసుకోవాలి. వన్ టైమ్ ఆప్షన్ ద్వారా ఈ పథకం కింద చేరేందుకు అవకాశాన్ని కల్పిస్తారు.




- ప్రైవేటు బీమా పథకాల్లో, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సురెన్స్ స్కీమ్ పరిధిలో ఇప్పటికే ఉన్న వారూ పీఎంజేఏవై కింద అదనంగా ప్రయోజనం పొందొచ్చు.
- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు తీసుకొచ్చే ప్రత్యేక యాప్ తో 70 ఏళ్లు దాటిన వారు సభ్యులుగా ఎప్పుడైనా చేరొచ్చు.
- దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లాల వారీగా కొత్త కార్డులు ఇస్తారు.





**ఏకవీర ఎల్లమ్మ ఆలయంను పర్యాటక**

## కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
గ్రేటర్ వరంగల్ 15 డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధిలోని కాకతీయ కాలం నాటి చారిత్రక ఏకవీర ఎల్లమ్మ ఆలయంను మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిగురువారం సందర్శించారు. చారిత్రాత్మక ఏకవీర దేవాలయాన్ని పరిశీలించారు. ఏర్పాటుచేసిన దేవాలయ ప్రాంత సరిహద్దులను, పూర్తయిన ఫెన్సింగ్‌ను పరిశీలించి, విగ్రహాల తరలింపు, విగ్రహాల పునరుద్ధరణ నవీకరణ వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడే ఉన్న జైన్ గుహలను సందర్శించి వాటిని పరిశీలించి పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాలని ఉన్న అధికారులను సూచించారు. దేవాలయ పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చారిత్రక ప్రదేశాలను కాపాడుతు, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్



**హనుమకొండ, తెలంగాణముచ్చట్లు :**
రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం కు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్లను తీసుకోవడం కోసం కొత్తగూడ ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ రమాదేవి తెలిపారు.ఎస్సీ. ఎస్టీ. బీసీ .మైనార్టీ. ఓబీసీ కులాలకు చెందిన లబ్ధిదారులు ఆన్లైన్లో చేసిన అప్లికేషన్ను హెల్ప్ డెస్క్‌లో ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రప్రసాద్, మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీవో రామకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసమయి సాహిత్య సంస్కృతిక సంస్థ వారిచే మరో అరుదైన పురష్కారం దక్కించుకున్న చిరంజీవి

**-ఆకుల మణికాంత్ ,**
**అధ్యక్షులు ,**
**హిందూ ధర్మ రక్షక సమితి**
**కె. పద్మావతి ,సెక్రెటరీ ,రాజమహేంద్రి యూత్ సర్కిల్ ..**

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
ఉత్తరాది నుండి దక్షిణాది వరకు కూచిపూడి నృత్యంలో అనేక అవార్డులను , పురాష్కారాలను తన సొంతం చేసుకున్న శ్రీ శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం విద్యార్థి చిరంజీవి సి హెచ్ "అభి" రసమయి సాహిత్య సంస్కృతిక సంస్థ వారిచే హైదరాబాద్ చిక్కడపల్లి లోగల శ్రీ త్యాగరాయ గాన సభలో బాలల ఉగాది పురష్కారాన్ని దక్కించుకున్న చిరంజీవి " అభి " ని పలువురు అభినందించారు . కళలకు , కూచిపూడి సంప్రదాయక నృత్యనికి చారిత్రాత్మకంగా , సాహితీ నగరంగా ఎనలేని ప్రసిద్ధి చెందిన రాజమండ్రి నుండి శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వహికురాలు, కళా తపస్వి శ్రీమతి తణుకు సాయి మాదవి సారథ్యంలో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టిన " అభి " అంచెలంచెలుగా భారతదేశ నలుమూలల తన ప్రతిభను చాటుకుంటు పెద్దల మన్ననలు పొందటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చిరంజీవి 'అభి " తల్లిదండ్రులు వెంకట్, భవానీలు వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు . ఈ సందర్భంగా అభి ని ఇంత గొప్పగా తీర్చి దిద్దిన సాయి మాదవి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ పురష్కారం విశ్రాంత ఇన్ కంట్యాక్స్ చీఫ్ కమిషనర్ శ్రీ ఎమ్. శరసింహాప్ప , విశ్రాంత గనులు , భూ గర్భ డైరక్టర్ డా. శ్రీ వి డి రాజగోపాల్ , రసమయి సంస్థ అధ్యక్షులు డా. ఎమ్ కె రాము, మోలుగు శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ కళా రత్న అవార్డు గ్రహీత శ్రీమతి ఎమ్ కె ఆర్ ఆశాలత వార్ల చేతులు మీదుగా అందుకుంటున్నందుకు చిరంజీవి అభి ఆనందాన్ని వ్యక్తం చేసింది. అనేకమంది పెద్దలు, సాహితి వేత్తలు, ప్రముఖులు "అభి"ని ఆశీర్వదించారు ." అభి " పేరు సాహితీ ప్రియుల కళల్లోను, కూచిపూడి నృత్యం లోను గుర్తుండిపోయే విధంగా లికించబడుతుందని పెద్దలు కితాబులు ఇచ్చారు. చిరంజీవి "అభి" రాజమండ్రి పేరు ప్రతిష్టలను ఖండాంతరాలుగా నిలపటం ఖాయమని , అభి క్రమశిక్షణ కూచిపూడి నృత్య శిక్షణలో ఎంతో ప్రాముఖ్యతను చాటుకుంటుంది. హిందూ ధర్మంలో మూల విరాట్ కు ప్రధాన దైవ సేవ వంటిది కూచిపూడి నృత్యం. మరొక్కసారి " అభి " అరుదైన పురాష్కారాన్ని హైదరాబాద్ లో పొందినందుకు చిరంజీవి " అభి " ను స్ఫూర్తిగా తీసుకుని గర్విస్తున్నాము. అభి గురువర్యులు సాయి మాదవి వారికి , అభి ని ప్రోత్సహిస్తున్న చిరంజీవి తల్లిదండ్రులు వెంకట్ , భవానీలకు మా సంస్థల తరుపున సంయుక్తంగా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము..

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు




**భూపాలపల్లి తెలంగాణ ముచ్చట్లు :** ఐఎన్‌టిఎస్‌ఓ నిర్వహించిన పరీక్షా ఫలితాలు నిన్న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో భూపాల్‌పల్లి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 125 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో మొదటి బహుమతి వెన్నంపల్లి వినూత్న,3వ తరగతి, మూడవ బహుమతి ఎస్ నక్షత్ర6వ మరియు పి సాయి రక్షిత్,5వ, నాలుగవ బహుమతి, ఎం శ్రీ సాత్విక 7వ ఐదవ బహుమతి, గాదర్ల ఆదితి 5వ,మరియు దుబాషి వెన్నీల,రామంచ సిరి చందన సాధించారు. అదేవిధంగా 39 కన్సోలేషన్ బహుమతులు, 8 స్పెషల్ బహుమతులు, 59 గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీరాల అనిల్ మాట్లాడుతూ నేటి పోటీ పరీక్షలను ధీటుగా ఎదుర్కోవడానికి ఇలాంటి జాతీయస్థాయి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల యొక్క మేధాసంపత్తిని పెంచడమే శ్రీ చైతన్య కరికులమని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ వెన్నంపల్లి భాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు :** మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా మండలం ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి- హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని గురించి ఏర్పాట్లను గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న మహిళల



నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ ఉపాధి అంశాల గురించి తెలియజేసేందుకు శిక్షణ కేంద్రంలో అనువుగా భవనం ఉండాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు శిక్షణా కార్యక్రమాలు అందించే ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్డీవో డాక్టర్ కె నారాయణ తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**హనుమకొండ తెలంగాణ ముచ్చట్లు ):** తెలంగాణ సాయుధ పోరాటం తొలి పోరాటయోధుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకుని జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, ముక్తి కోసం విముక్తి ఉద్యమంగా కడవండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి హాజరు కావడం గర్వకారణమని అన్నారు. అప్పట్లో నిజాం పాలనలో జాగిదారులు, దేశ్ముకులు, భూస్వాములు, పాండేలు, మొదల్కైన దొరల ఆగడాలకు విసిగి వేసారిన ప్రజలను చ్కెతన్యపరిచి జనగామ తాలూకా విసునూరు దేశ్ ముక్ రామచంద్రారెడ్డి ఆధీనంలో నున్న 60 గ్రామాలలో ఒకట్కైన కడవెండి రామ చంద్రారెడ్డి తల్లి జానకమ్మకు వ్యతిరేకంగా అనేకమార్లు గొడవలు జరగడం తొలిసారిగా పన్నులు చెల్లింపు కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది కొమురయ్యను హతమార్చాలని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ఆత్మరక్షణ కోసం 60 మంది వాలంటరీ దళాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇంతటి ఉద్యమ స్ఫూర్తి స్మరించుకోవడం ఎంత్కైనా ఉందని ఆయన అన్నారు సుమారు 200 మంది ప్రజలు పైగా దొరలకు వ్యతిరేకంగా నినాదాలతో ఆ ప్రదేశాలంతా ఊరిస్తూ ర్యాలీగా బయలుదేరిన సమయంలో గడికి ఎదురుగా ఉన్న ప్రైవేటు రక్షణ దళం ర్యాలీగా వస్తున్న ప్రజలను చూసి దిగ్భ్రాంతుల్కె మిష్కల్ అలీ నాయకత్వంలోని దొరల రక్షణ బృందం కాల్పులు జరపడం జరిగింది ఆ క్రమంలో దొడ్డి కొమరయ్య మరణించడం జరిగింది శాంతియుతంగా జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి దొడ్డి కొమురయ్య మరణం స్ఫూర్తిదాయకమై చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సైతం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది, అని దొరల ఆధీనంలో ఉన్న భూములను పంచడం జరిగిందని ఆయన తెలిపారు కార్యక్రమంలో డిఆర్ఓ వైవి గణేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి. శివాజీ, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి ఆసనాల శ్రీనివాస్ గౌడ సంఘం అధ్యక్షులు రామస్వామి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్, ఎన్జీవో నాయకులు మండల పరశురాములు వివిధ కుల సంఘ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు సన్నబియ్యం



**భూపాలపల్లి తెలంగాణ ముచ్చట్లు :** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందిస్తున్న కార్యక్రమాన్ని మంత్రి సీతక్క మరియు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు పెద్దాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి డీలర్ అజ్మీర్ హేమ నాయక్ ఆహ్వానం మేరకు... పెద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలోని రేషన్ షాపు నందు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ షుకుర్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మడ్డి కిషోర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు గట్టు మహేందర్, బీసీ సెల్ అధ్యక్షులు దెబ్బేట తిరుపతి ,సీనియర్ నాయకులు తోడేటి విజేందర్ ,కత్తి తిరుపతి తాళ్లపల్లి హరీష్ ,పైతేరి సాంబయ్య తాళ్లపల్లి రమేష్ గుండ గాని రాజు ఎస్టీ సెల్ అధ్యక్షులు బిస్కుల పైడి మూల రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ హరితవనాన్ని కాపాడుకోవాలి: బీఆర్ఎస్వీ




**హనుమకొండ తెలంగాణ ముచ్చట్లు :** ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సుబేదారి హనుమకొండలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలలో ఉన్నటువంటి హరిత సంపదను ధ్వంసం చేస్తున్న ప్రభుత్వంపై నిరసనగా వాకర్స్ నుంచి టిఆర్ఎస్వి సంతకాల సేకరణ చేస్తున్న సందర్భంలో అక్రమంగా పోలీసులు వచ్చి అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ " రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక కుట్రపూరితంగా ముందస్తు ఆలోచన తోటి హైదరాబాదుకి 'గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాద్' పిలపడే సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని టీజీఐసీ ద్వారా తన వాటాల కోసం ప్రవేట్ వ్యక్తుల వర్షం చేస్తున్నారు. హైదరాబాదుకి ప్రజలు ఊపిరికి ఆక్సిజన్ అందిస్తున్నటువంటి, దాదాపు 700 జంతు జాతులకు నివాసంగా ఉన్నటువంటి, ఊపిరి పీల్చుకోవడమే ప్రజలకు ఇబ్బందిగా ఉన్నటువంటి మరో ఢిల్లీ లా కాకుండా హైదరాబాదును కాపాడుతున్న ఈ గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాదుని ధ్వంసం చేస్తూ, అనేక జంతువులను కర్కశంగా చంపుతూ, మెడికల్ కాంపౌండ్ ధ్వంసం చేస్తూ,ప్రజల ప్రాణాలను రక్షణ కల్పించిన చెట్లను

కుట్రపూరితంగా నరికి వేస్తూ రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి దుర్మార్గకు పరిపాలనకు తారుకాను అని అన్నారు. గతంలో ఎందరో ముఖ్యమంత్రులు ఈ ప్రాంతాన్ని ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ ఎవరు కూడా హరిత సంపదను ధ్వంసం చేసే విధంగా ఆలోచన చేయలేదు కానీ రేవంత్ రెడ్డి తన యొక్క రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రియల్ ఎస్టేట్ దందా కోసం రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి, అని ఒక బ్రాండ్ పెట్టుకొని హరిత సంపదను ధ్వంసం చేసి ప్రజల ప్రాణాలతోటి సొమ్ము చేసుకున్నటువంటి ఈ రేవంత్ రెడ్డి ని ప్రజలు, చరిత్ర ఏనాటికి కూడా క్షమించదని అని చెప్పి మేము తెలియజేస్తున్నాం. ఇంత దుర్మార్గమైన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నటువంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాపాడే బాధ్యతలు ఈ బీజేపీ ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదు,వాళ్లు తలుచుకుంటే ఒక ఆర్డర్ ద్వారా దాని ఆపొచ్చు.కానీ బిజెపి కాంగ్రెస్ చీకటి ఒప్పందం తోటి వాళ్ళ వాటాల కోసం ఇయ్యాల తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని ధ్వంసం చేయాలని ఆలోచనతోటి కుట్రపూరితంగా 400 ఎకరాల భూమిని అమ్ముకుంటున్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఏబీపీ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కూడా అక్రమ 400 ఎకరాల భూమి కబ్జాను వ్యతిరేకించినప్పటికీ ,ఇప్పటివరకు ఆ విద్యార్థి సంఘాలకు సంబంధించిన జాతీయ పార్టీలు కాంగ్రెస్ మరియు బిజెపి ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడం దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మేల్కొని 400 ఎకరాలను యూనివర్సిటీకి అప్పజెప్పి కనీసం ఆ పదవి గౌరవాన్ని కాపాడాలని కోరుకుం టున్నాను లేని యెడల భవిష్యత్తులో భూముల కోసం ప్రత్యేక కార్యచర ప్రకటించి కాకతీయ యూనివర్సిటీ నుంచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని చెప్పి మేము డిమాండ్ చేస్తానం" అన్నారు. బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు గొల్లపల్లి వీర స్వామి, పస్తం అనిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూములను పరిరక్షించండి

## మరోసారి పార్లమెంటులో గళమెత్తిన ఎంపీ రవిచంద్ర

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములు అన్యాక్రాంతం కాకుండా,వాటి పరిరక్షణకు తన వంతు కృషి సల్పుతున్నారు. గచ్చిబౌలి వద్ద నెలకొన్న ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా కేంద్రాన్ని మరో సారి కోరారు.అత్యంత విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి మొన్న రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, నిన్న సహచర ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే.అలాగే, ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు.ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవాలని చూసినా కూడా ఆయన ఏ మాత్రం వెనుకడు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు వైఖరిని ఎండగట్టారు.విద్యా,పరిశోధనా, నైపుణ్యాభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకి చెందిన విలువైన ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు.హెచ్ సీయు క్యాంపస్ లోని ఈ భూముల్లో నీటి వనరులతో పాటు అరుదైన వృక్ష సంపద,పక్షి జాతులు,భారీ రాళ్ల వరుసలు, జింకలు,మన జాతీయ పక్షి అయిన నెమళ్లు ,తాబేళ్లు, సరీసృపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,వాటి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.చక్కని జీవవైవిధ్యంతో కూడిన ఇక్కడ నుంచే కాంక్రీట్ జంగల్ గా మారిన పరిసర ప్రాంతాలకు సహజ వాయువు లభిస్తున్నదని తెలిపారు. ఇటువంటి భూముల్ని వేలం వేసేందుకు గాను అందులో ఉన్న భారీ వృక్షాలను రాత్రిపగలు అనే తేడా లేకుండా జేసీబీలు,ప్రొక్లైనర్లతో యధేచ్ఛగా నర్కేస్తున్నారని,వద్దని అడ్డుపడుతున్న విద్యార్థులు,అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా సభకు సమర్పిస్తానని ఆయన తెలిపారు.కూడా చెట్లను నర్కేస్తు పచ్చదనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే హక్కు ఎవరికి కూడా లేదని,ఈ భూములను వేలం వేయకుండా, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

# గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు గురుకుల ప్రాంగణంలోని తరగతి గదులను భోజనశాలను వంటశాలను డార్మెటరీని తనిఖీ చేశారు. మరియు బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని తప్పకుండా పాటించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఐదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. రోజు న్యూస్ పేపర్ చదవాలని తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులను ప్రశ్నలు ఎక్కువగా అడగాలని సూచించారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు.అనంతరం రంగదాంపల్లి శివారులో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ సలీం, ప్రిన్సిపల్ శ్రీవాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబజార్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం తెలంగాణ ముచ్చట్లు :** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతు బజార్ను ప్రారంభించారు.. గతంలో ఉన్న ఈరైతు బజార్ కొన్ని కారణాలవల్ల మూతపడిందని ప్రజల సౌకర్యార్థం మళ్లి ఆరైతుబజార్ను ప్రారంబించామన్నారు.. రైతులు కష్టపడి పండించిన కూరగాయలు అమ్ముకొవడానికి రైతు బజారును ప్రారంబించామన్నరు.. వివిద పనులపై ఖమ్మం నగరానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు పాత బస్టాండ్కు సమీపంలో

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారమెప్పుడో..?

**పెద్దపల్లి తెలంగాణముచ్చట్లు :** ప్రజల యొక్క పలు రకాలయినటువంటి సమస్యలకు పరిష్కారాలను చూపే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టింది . ప్రజలకు సత్వర పరిష్కారాలను చూపడంలో అదికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు అరొపిస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు వారి యొక్క సమస్యల పరిష్కారం లొ భాగంగా ఆర్జీదారులకు సమస్య యొక్క పరిష్కార స్థాయిని తెలియజేయడంలొ అదికారులు విఫలమవుతున్నారు. తద్వారా ఆర్జీదారుల యొక్క సమస్యల పరిష్కారాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయిందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జీదారులు విసిగి వేసారి సమస్య పరిష్కారం వివరణ కొరినప్పటికి పరిశీలనలొ ఉందనె నేపంతొ కాలయాపన చేస్తూ సమాధానం చెప్పి దాటవేస్తున్నారు. ప్రజావాణి లొ ఇచ్చిన ఆర్జీ పై సంభందిత అదికారుల నుంచి రిపొర్టు పంపడానికి 2 నుంచి 3 నెలలకు పైగానె సుమయం పడుతుందని పలువురు వాపోతున్నారు.ఇప్పటి కైన జిల్లా కలెక్టర్ స్పందించి. ప్రజావాణి ఆర్జీ దారులకు సత్వర పరిష్కారాలను చూపే విధంగా చర్యలు తీసుకొవడంతొ పాటు ప్రజలకు ప్రజావాణి పై నమ్మకం కలిగెలా చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు కొరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి




**కుత్బుల్లాపూర్ తెలంగాణముచ్చట్లు :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయిం చిన రూ.3,39,000/- సిఎం రిలీఫ్ ఫండ్ 15 చెక్కులను లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్ మరియు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషకరం

**కూకట్‌పల్లి తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని కూకట్పల్లి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ గాదే శివ చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు రాష్ట్రంలో ధనికులే సన్న బియ్యాన్ని తినేవారని ఇప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కళ్ళల్లో సంతోషాన్ని నింపారని ఆయన కొనియాడారు.

# సహకార సంఘాల బలోపేతానికి కృషి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు**

హన్మకొండ నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) కార్యాలయంలో తెలంగాణ సహకార శాఖ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలా ఆధారిత వ్యవస్థ పై మరియు సహకార సంఘాల అభివృద్ధి పై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల బలోపేతానికై దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ వారు నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వకారణం అన్నారు. సహకార సంఘాల కూడా వ్యాపారాలు విస్తరించుకుని రైతు ఉత్పత్తిదారుల సంస్థలాగా పని చేయాలని దీనిద్వారా సంఘాలు లాభాలను గడించాలని అన్నారు. సహకార సంఘాల సాధారణ సేవా కేంద్రాలుగా అన్ని సేవలు మీ సేవ మాదిరి అందిస్తూ రైతులకు దగ్గర కావాలని అన్నారు. దీర్ఘ కాళిక రుణాలు




అందించి అధిక ఆదాయాన్ని రైతులకు చేకూర్చే విధంగా కృషి చేయాలని, ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేస్తూ ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలని కోరారు.

మా బ్యాంకు టర్నోవర్ 870 కోట్ల నుండి 2 వేల 229 కోట్లకు చేరడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో 19 శాఖలుగా ఉన్న డిసిసిబి బ్యాంక్ సేవలను ఇప్పుడు 32 శాఖలుగా సేవలు అందజేస్తున్నాం. నందనం సొసైటీ ద్వారా సూపర్ మార్కెట్‌నీ విజయవంతంగా నడుపుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని పథకాలను రైతులకు అం దిస్తూ సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ ఎండీ అన్నపూర్ణ, నాబార్డ్ డీడీఎం చంద్ర శేఖర్, ఉమ్మడి జిల్లా సహకార అధికారులు సంజీవ రెడ్డి, నీరజ, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వాల్యా నాయక్, వెంకటేశ్వర్లు, సర్దార్ సింగ్, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్, డిసిసిబి డైరెక్టరు జగన్ మోహన్ రావు,హరి ప్రసాద్, యాదగిరి రెడ్డి,పాక్స్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం





**పర్వతగిరి, తెలంగాణ ముచ్చట్లు :**వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ఆదేశానుసారం పర్వతగిరి మండల కేంద్రంలోని రెండు రేషన్ షాప్స్ నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని తెలిపారు .తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని అలాగే పేద ప్రజల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో పేద ప్రజలకు రేషన్ షాప్‌ల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మాకమని కొనియాడారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ జరగడం లేదని పేర్కొన్నారు. ఇంత గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డిని మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆదరణ, ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వంపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా, సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయ క్ పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు నిరంకుశ పాలన: దాస్యం వినయ్‌భాస్కర్




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో ప్రజా పాలన కాదు నిర్బంధాల పాలన, నిరంకుశ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన కేయూ విద్యార్థులను, నాయకులను సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం, హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లొద్దు... పర్యావరణాన్ని, యూనివర్సిటీ అస్తిత్వాన్ని దెబ్బతీయొద్దు అని అన్నారు. నాడు తెలంగాణ కోసం నేడు హక్కుల కోసం పోరాటంలో విద్యార్థుల పాత్ర ప్రముఖమైందని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అనేక హమీలు ఇచ్చిందని, నేడు హక్కుల కోసం ప్రశ్నిస్తుంటే అరెస్ట్‌లు చేస్తూ అవమానపరుస్తోందని తెలిపారు ప్రజా పాలన అందిస్తామన్న కాంగ్రెస్ నేడు నిర్బంధాల పాలన , నిరంకుశ పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలం ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న హెచ్‌సీయూ, ఇతర యూనివర్సిటీ విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామ్యం... వారి అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నాం విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ, మేము పోరాడుతాం కాంగ్రెస్ విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేవరకు ఉద్యమిస్తాం. కాంగ్రెస్ ను ప్రశ్నిస్తాం అని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు – బైరపాక ప్రశాంత్, గొల్లపల్లి వీరస్వామి, పస్తం అనిల్, రాసురి రాజేష్ (బీఆర్ఎస్వీ ), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు) భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), హకీం నవీన్ (ఏ.ఐ.ఎస్.బి), కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ) మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ), మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు), మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఎఫ్), ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్. యు) , కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ (బీఎస్ఎఫ్), రాచకొండ రంజిత్, వంశీ (పి.డి.ఎస్.యు), వినయ్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) లు ఉన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాన్ని నిరసిస్తు భారతీయ జనతా యువమోర్చా వరంగల్ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడు కోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలి అని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ చేతగాని రేవంత్ రెడ్డి పరిపాలన చేయరాకపోతే వెంటనే రాజీనామా చేయాలని అంతేగాని హైదరాబాద్ మహా నగరానికి ఆక్సిజన్ లాంటి సెంట్రల్ యూనివర్సిటీ బయోడైవర్సిటీ పార్క్ ని తనకు అనుకూలించే ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అమ్మడం సరికాదని అదేవి ధంగా విద్యార్థుల భావి భవిష్యత్తు కోసం ఉంచబడిన సెంట్రల్ యూనివర్సిటీని అన్యాక్రాంతం చేయడానికి చూస్తే భారతీయ జనతా పార్టీ సహించబోదని దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏర్రగోల్ల భరత వీర్ యాదవ్ మాట్లాడుతూ. కెసిఆర్ ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే దాన్ని వారసత్వంగా రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ భూములను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని దీనిని వెంటనే ఆపకపోతే ఉద్యమం తీవ్రతరం చేసి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తూ ఎక్కడికక్కడ రాష్ట్ర ప్రభుత్వనాయకులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రావణ్ గారు బిజెపి వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల రఘునారెడ్డి, మున్నా వినయ్ పటేల్ పాల్గొన్నారు.

# అధికారులు లేని డీపీవో పర్యటన



**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు :** శాయంపేట మండల కేంద్రం లోని గ్రామపం చాయతీ పరిధిలో నిర్వ హించే పారిశుధ్య, డంపింగ్ యార్డ్ పని తీరును జిల్లా పంచా యతీ రాజ్ అధికారి డిపిఓ లక్ష్మీ రమా కాంత్ పర్యవేక్షిం చారు. అయితే జిల్లా ఉన్నత స్థాయి అధి కారి మండల కేంద్రంలో పర్యవేక్షిస్తున్నా మండల స్థాయి అధికారులు గమనించకపోవడంతో చర్చనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న కాసేపటికి శాయంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నాకర్ డిపిఓ లక్ష్మిరమాకాంత్‌తో కలిసి డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. డిపిఓ మండల కేంద్రానికి ఎందుకు వచ్చారు. ఏం చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది. స్థానికంగా ఉండే మండల అధికారులు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మండల కేంద్రానికి వస్తే మీడియా మిత్రులకు సమాచారం ఇవ్వకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ముక్కున వేలేసుకుంటున్నారు. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల అధికారుల తీరు మాత్రం మారడం లేదని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

# అసమర్ధత కాంగ్రెస్ సర్కార్‌పై ఇక సమరమే

**స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి:**

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి**

**ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**జిల్లా పదాధికారుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దిశానిర్దేశం**




**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ జిల్లా ధర్మారంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన, బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని బిజెపి నిర్ణయించి, రైతు వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడాలని తీర్మానించి, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగున నిలదీసి ఒత్తిడి తీసుకువచ్చేలా ఆయా అంశాలపై ఆందోళన నిరసనలకు సిద్ధం కావాలని తీర్మానించారు. కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ పార్టీ అని గుర్తుకు చేస్తూ...రాబోయే రోజుల్లో ఏప్రిల్ 6 తేదీన బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు సంస్థాగతంగా చేయవలసిన కార్యక్రమాలపై, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన సంస్కరణలు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 10 సంవత్సరాల కాలంలో వికసిత్ భారత్ దిశగా ప్రయనిస్తున్నా విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా, మండల పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in